ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం

# టీ-మీడియా

సామాజికం.. ప్రజల పక్షం...

సంపుటి : 9
సంచిక : 17
పేజీలు : 3

మంగళవారం, ఆగస్టు 12, 2025

GSTIN:36FDKPS1308P1ZX | Digital, tmedia.net.in

ఎడిటర్ : శనగపాటి మురళీకృష్ణ

## బాల్య మిత్రులు చేయూత

● మృతుడి కుమార్తెకు ఫిక్స్ డ్ డిపాజిట్ బాండ్



**టి మీడియా, ఆగస్టు 11,పినపాక ప్రతినిధి:** మానవతా విలువలు కనుమరుగవుతున్న నేటి తరంలో తమ చిన్ననాటి స్నేహితుడి కుటుంబానికి ఆర్థిక చేయూతనందించి పలువురికి ఆదర్శంగా నిలిచారు అశ్వాపురం మండలం మల్లెలమడుగు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 2003-04 బ్యాచ్ పదవ తరగతి పూర్వ విద్యార్థులు. చిన్ననాటి స్నేహితుడు చెన్నం శెట్టి సాంబయ్య ఇటీవల మృతి చెందగా, మృతుడి దశదినకర్మలు సోమవారం నిర్వహించారు. మృతుడి కుటుంబం కష్టాల్లో ఉన్నదని తెలుసుకొని స్నేహితుడి కుటుంబానికి ఆర్థిక చేయూతను అందించేందుకు, అందరూ వాట్సప్ గ్రూపు ద్వారా 30 వేల రూపాయలు విరాళాలు వసూలు చేశారు. వసూలు చేసిన

మిగతా 3లో



## సెలవులకు ఊరెళ్తున్నారా..

# జర భద్రం

• ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్

**టి మీడియా, ఆగస్టు 11,భద్రాద్రి కొత్తగూడెం:** వరుసగా సెలవులు రావడంతో చాలా మంది దూర ప్రయాణాలు చేస్తారు.ఇదే అదనుగా దొంగలు చేతివాటం ప్రదర్శిస్తారు.ఇంటిని వదిలి దూర ప్రయాణాలు చేసే వారు అప్రమత్తంగా ఉండాలని,ముందస్తుగా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు అన్నారు.ఈ నెల 15,16 మరియు 17 తారీఖులలో వరుస సెలవుల దృష్ట్యా చోరీల నియంత్రణకు అన్ని చర్యలు చేపట్టామని,జిల్లా ప్రజలను అప్రమత్తం చేస్తున్నామన్నారు.అంతర్రాష్ట్ర దొంగల ముఠా మన జిల్లా పరిసర ప్రాంతాల్లో సంచరిస్తున్నట్లు పోలీసు వారికి సమాచారం అందిందని తెలిపారు.ఈ దొంగల ముఠా తాళం వేసి ఉన్న ఇండ్లలో దొంగతనాలకు పాల్పడుతున్నారని తెలిపారు. పోలీసు శాఖ తరపున రాత్రి వేళల్లో వీధుల్లో గస్తీని ముమ్మరం చేస్తున్నామన్నారు.ఈ విషయంలో జిల్లా పరిధిలోని ప్రజలు కూడా జాగ్రత్తలు తీసుకోవాలని ప్రజలకు పలు సూచనలు చేశారు.దూర ప్రాంతాలకు వెళ్లేవారు తమ ఇంటి చిరునామా,ఫోన్ నెంబర్‌ను సంబంధిత పోలీసు స్టేషన్ అధికారులకు సమాచారం అందించాలని తెలిపారు.దీంతో వారి వివరాలను రిజిస్టర్‌లో నమోదు చేసుకుని ఊర్లెళ్లిన వారి ఇండ్ల పరిసర ప్రాంతాల్లో నిఘాను ఏర్పాటు చేస్తామని తెలిపారు.మీరు ఇంట్లో లేని సమయంలో మీ ఇంటిని గమనిస్తూ ఉండమని మీ ఇంటి దగ్గర గల మీకు నమ్మకమైన ఇరుగు పొరుగు వాళ్ళకు చెప్పడం మంచిదన్నారు.విలువైన వస్తువుల సమాచారాన్ని,వ్యక్తిగత ఆర్థిక విషయాలను ఇతరులకు చెప్పకూడదని సూచించారు.ఇంట్లో బంగారు నగలు,నగదు

మిగతా 3లో

# దరఖాస్తులను పరిష్కరించాలి

## ప్రజావాణిలో కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

● 14 నుంచి 17 వరకు భారీ వర్షాలు అవకాశం



**టి మీడియా, ఆగస్టు 11,ఖమ్మం:** ప్రజావాణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి జిల్లా అధికారులను ఆదేశించారు.సమీకృత జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అదనపు కలెక్టర్లు డాక్టర్ పి.శ్రీజ, పి.శ్రీనివాస్ రెడ్డి లతో కలిసి ప్రజల అర్జీలను స్వీకరించారు.జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ,లి ఖమ్మం జిల్లాకు సంబంధించి 292 సి.ఎం. ప్రజావాణి దరఖాస్తులు పెండింగ్ ఉన్నాయని, వీటితో పాటు జిల్లా ప్రజావాణిలో పెండింగ్ ఉన్న వాటిని కూడా త్వరితగతిన డిస్పోజ్ చేయాలని అన్నారు. ప్రజా ప్రతినిదులు వివిధ అంశాలపై అందించిన 46 దరఖాస్తులు పరిశీలించి 3 రోజులలో క్లియర్ చేయాలని అన్నారు. ప్రజాప్రతినిధుల దరఖాస్తు పరిష్కారం మనం చేయలేని పక్షంలో దానికి గల కారణాలు తెలుపుతూ లేఖ రాయాలని కలెక్టర్ తెలిపారు.వార్తా పత్రికలో ప్రచురితమయ్యే 75 ప్రభుత్వ వ్యతిరేక వార్తలకు సంబంధించి సంబంధిత శాఖ అధికారులు ఫాలో అప్ చేస్తూ రిపోర్ట్ వారం రోజులలో అందించాలని అన్నారు. ఆగస్టు 14 నుంచి 17 వరకు విస్తారంగా వర్షాలు పడతాయని వాతావరణ శాఖ సూచనలను జారీ చేసినందున అధికారులు అప్రమత్తంగా హెడ్ క్వార్టర్ లో అందుబాటులో ఉండాలని అన్నారు. స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు జిల్లా అధికారులు తప్పనిసరిగా హాజరు కావాలని, ఆగస్టు 12 సాయంత్రం లోపు ఉత్తమ ప్రతిభ కనబరిచిన ఉద్యోగుల జాబితా పంపాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రభుత్వ కార్యాలయాలపై సోలార్ ప్యానల్స్ ఏర్పాటుకు ప్రభుత్వం నిర్ణయించిందని, దీనికి సంబంధించి అధికారులు అవసరమైన చర్యలు చేపట్టాలని అన్నారు.

**గ్రీవెన్స్ కొన్నీ పిర్యాదులు**

**వైరా మున్సిపాలిటీ ఎస్సీ** కాలనీకు చెందిన డి.రాంబాబు ఇంటి నెంబర్ కోసం దరఖాస్తు చేసుకున్నానని, తమకు ఇంటి నెంబర్ మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, వైరా మున్సిపల్ కమీషనర్ కు రాస్తూ నిబంధనల ప్రకారం అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు.మధిర లేడీస్ హస్టల్ నందు నివాసం ఉంటున్న డి. వెంకటమ్మ తన భర్త కలెక్టర్ కార్యాలయంలో స్వీపర్ గా పని చేసేవారని, 2023 సంవత్సరంలో మరణించారని, తన భర్త రికార్డులు పరిశీలించి స్వీపర్ గా పని చేసినట్లు ధృవీకరణ పత్రం ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, కలెక్టరేట్ ఏఓ కు రాస్తూ పరిశీలించి అవసరమైన చర్యలు చేపట్టాలని అన్నారు.కొణిజెర్ల మండలం పల్లిపాడు గ్రామంలోని హైస్కూల్ నందు స్వీపర్ గా పనిచేస్తున్న వెంకటేశ్వర్లు తనను ఎటువంటి కారణం లేకుండా ఉద్యోగం నుంచి తొలగించారని తనకు మళ్ళీ స్వీపర్ గా అవకాశం ఇవ్వాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, జిల్లా విద్యాశాఖ అధికారికు రాస్తూ పరిశీలించి అవసరమైన



చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. సింగరేణి మండలం పోలంపల్లి గ్రామానికి చెందిన గుగులోత్ మాంగ్య తమ సర్వే నెంబర్ 189/2/1 లో ఉన్న వ్యవసాయ భూమి తన పేరు మీద పట్టా చేయలేదని, తన పేరు మీద పట్టా జారీ చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, తహసిల్దార్ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని అన్నారు.చింతకాని మండలం నాగులవంచ గ్రామానికి చెందిన విజయలక్ష్మి తనకు చిన్న వయస్సులో పోలియో రావడం వలన వంద శాతం శారీరక వైకల్యం ఉందని, తనకు సొంత ఇళ్ళు లేదని, 70 గజాల భూమి ఉందని, ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, చింతకాని ఎంపిడిఓ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు.రఘునాథపాలెం మండలం పువ్వాడనగర్ కు చెందిన షేక్ బీబమ్మ, కట్ట మోహన్ దుర్గా, నల్ల నీలవేణి తమ గ్రామంలో 129 ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేశారని, 126 మంజూరు పత్రాలు పంపిణీ చేశారని, తమ 3 పేర్లు జాబితాలో ఉన్నప్పటికీ ఇప్పటి వరకు మంజూరు పత్రాలు అందించలేదని, తమకు ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలు అందించాలని కోరగా ఎంపిడిఓ కు రాస్తూ నిబంధన ప్రకారం చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు.ప్రజావాణి కార్యక్రమంలో డిఆర్ఓ ఏ. పద్మశ్రీ, డిఆర్డిఓ ఎన్. సన్యాసయ్య, జిల్లా అధికారులు, కలెక్టరేట్ ఏ.ఓ. కె. శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.



## కశ్మీర్‌లో జవాను దుర్మరణం

● కారేపల్లిలో విషాదం

**టీ మీడియా,ఆగస్టు11, సింగరేణి(కారేపల్లి):** ఖమ్మం జిల్లా కారేపల్లిలో విషాదం నెలకొంది. కశ్మీర్ లోయలో జరిగిన ప్రమాదంలో కారేపల్లికి చెందిన ఆర్మీజవాను మృతిచెందారు.వివరాల్లోకి వెళ్తే.. కారేపల్లి మండలం సూర్యతండాకు చెందిన బానోతు అనిల్ (30) కశ్మీర్ లోయలో ఆర్మీ జవానుగా విధులు నిర్వహిస్తున్నారు. సోమవారం ఉదయం గస్తీ

మిగతా 3లో

## దరఖాస్తుల పరిష్కారానికి చర్యలు

● జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్

**టి మీడియా, ఆగస్టు 11,భద్రాద్రి కొత్తగూడెం:** ప్రజావాణి కార్యక్రమంలో వచ్చిన ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ సంబంధిత అధికారులను ఆదేశించారు.

సోమవారం ఐడిఓసి కార్యాలయ సమావేశ మందిరంలో ప్రజావాణి నిర్వహించి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల సమస్యల పరిష్కారానికి సంబంధిత అధికారులకు ఎండార్స్ చేశారు......

**గ్రీవెన్స్ లో కొన్ని ఫిర్యాదులు**

జూలూరుపాడు మండలం మాచినేని పేటలో నివాసముంటున్న మూడ్ లచ్చు మరియు అతని భార్య వికలాంగులైన తమకు జీవనాధారం లేక అనేక ఇబ్బందులకు గురి అవుతున్నామని, డిగ్రీ పూర్తి చేసిన తనకు జీవన ఉపాధి కొరకు ఏదైనా ఉద్యోగం కల్పించాలి అని చేసిన దరఖాస్తును పరిశీలించి తగు చర్యలు నిమిత్తం జిల్లా



ఉపాధి కల్పనాధికారికి ఎండార్స్ చేశారు.చుంచుపల్లి లో నివాసముంటున్న కాకాటి అనూష లైసెన్సు ల్యాండ్ సర్వేయర్ గా

మిగతా 3లో

## నాగమణి మృతి పార్టీకి తీరని లోటు

- మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు



**టి మీడియా, ఆగస్టు 11,ఖమ్మం:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, అశ్వారావుపేట నియోజకవర్గం, దమ్మపేట మండలానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకురాలు, ఉమ్మడి ఖమ్మం జిల్లా మహిళా విభాగం మాజీ అధ్యక్షురాలు, పార్టీ వ్యవస్థాపక కార్యకర్త నాగమణి ఆకస్మిక మరణం పట్ల బీఆర్ఎస్ పార్టీ మాజీ లోక్‌సభ పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు తీవ్ర విచారం వ్యక్తం చేశారు. పార్టీ బలోపేతానికి కృషి చేయడం తో పాటు, మహిళా కార్యకర్తలకు మార్గదర్శకత్వం వహించిన వ్యక్తిగా నాగమణి గుర్తుండిపోతారని ఆయన పేర్కొన్నారు. ఆమె పార్టీ పట్ల చూపిన

మిగతా 2లో



## విద్యార్థులకు నులిపురుగు నివారణ మాత్రలను పంపిణి

**టీ మీడియా,ఆగస్టు11, సింగరేణి(కారేపల్లి) :** కారేపల్లి మండలంలోని విద్యాలయాలలో విద్యార్థులకు సోమవారం నులిపురుగుల నివారణ మాత్రలను పంపిణి చేశారు. కారేపల్లి మోడల్ స్కూల్‌లో జరిగిన కార్యక్రమంలో విద్యార్థులకు ఎంపీడీవో మల్లెల రవీంద్రప్రసాద్, మండల వైద్యాధికారి బీ.సురేష్ లు అల్బెండజోల్ మాత్రలను అందజేశారు. ఈసందర్బంగా వారు మాట్లాడుతూ నులిపురుగులు ఎదిగే పిల్లల ఆరోగ్యంపై తీవ్ర ప్రభావాన్ని చూపుతాయన్నారు. పిల్లల ఎదుగుదల, కడుపులో నొప్పి, రక్తహీనత, ఆకలి కాకపోవటం, పోషకాహార లోపం, వాంతులు కావడం వంటి లక్షణాలు అనిపిస్తాయన్నారు. విద్యార్థులు వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలన్నారు. చేతులు తప్పని సరిగా శుభ్రం చేసుకుంటూ ఉండాలన్నారు. ఈకార్యక్రమంలో ప్రిన్సిపాల్ ప్రేమ్‌కుమార్, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ నరేందర్‌రావు, పీఆర్ ఏఈ రాజశేఖర్, హెల్త్ సూపర్‌వైజర్ సూర్యం, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## జల్లేపల్లిలో హెల్త్ ఎన్‌డిడి ప్రోగ్రాం

**టీ మీడియా ,ఆగస్టు 11 ,పాలేరు ప్రతినిధి:**
తిరుమలాయపాలెం మండల పరిధిలోని జల్లేపల్లి గ్రామంలో ఆరోగ్య శాఖ వారి ఆధ్వర్యంలో ఆరోగ్య సిబ్బంది,అంగన్వాడి టీచర్లు, స్కూల్ టీచర్లు సంయుక్తంగా హెల్త్ ఎన్ డి డి ప్రోగ్రాం ఘనంగా నిర్వహించారు. హైస్కూలు, ప్రైమరీ స్కూల్ అంగన్వాడి మరియు గ్రామంలో గల 281 మంది పిల్లలకు క్రిమి నివారణ ఆల్ బెండ్ జోల్ టాబ్లెట్లను పంపిణీ చేయడం జరిగినది. ఈ కార్యక్రమం గురించి ఏఎన్ఎం పార్వతి వివరిస్తూ, ఒకటి నుండి 19 సంవత్సరాల వయసు గల పిల్లలు శారీరకంగా ఎదుగుదలను నిరోధించే ప్రేగులలో ఉండే క్రిములను సంహరించే హెల్త్ ప్రోగ్రాం ప్రతి సంవత్సరం ఫిబ్రవరి మరియు ఆగస్టు నెలలో భారత ఆరోగ్య శాఖ క్రమం తప్పకుండా ఎన్ డి డి ప్రోగ్రాం నిర్వహిస్తుందని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమం వరుసగా మూడు రోజులు ఉంటుందని ఈరోజు తీసుకొని వారికి మరల ఇస్తామని ఆమె తెలిపారు. ఈ టాబ్లెట్లను అన్నం తిన్న తర్వాతనే ఉపయోగించాలని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో పిఎంసి జిల్లా పరిషత్ స్కూల్ హెడ్మాస్టర్ దారా రాజేష్, స్కూల్ టీచర్లు, అంగన్వాడి టీచర్లు ఎస్ పద్మ, కే మల్సూరమ్మ, ఆశా వర్కర్లు వీరమ్మ, కవిత తదితరులు పాల్గొన్నారు.



## కోతులగుంపుతో తెగిన రైల్వే విద్యుత్ తీగ

### గంటన్నర నిలిచిన కాకతీయ ఎక్స్‌ప్రెస్

**టీ మీడియా,ఆగస్టు11, సింగరేణి(కారేపల్లి):**
కారేపల్లి రైల్వే జంక్షన్‌లో కోతుల గుంపు సోమవారం భీభత్సం సృష్టించాయి. కోతులు కారేపల్లి రైల్వే స్టేషన్ సమీపంలోని క్యాబిన్ వద్ద రైల్వే విద్యుత్ లైన్‌పై గెంతుతూ ఆటలాడాయి. ఒక కోతి విద్యుత్ తీగకు తాకటంతో దానికి విద్యుద్ఘాతం తలిగి పెద్ద శబ్దం వచ్చి అక్కడే మృతి చెందింది. ఆదే సమయంలో విద్యుత్ వైరు కూడా తెగి కిందకు వేలాడింది. విద్యుత్ వైరు తెగిన విషయం గమనించిన రైల్వే అధికారులు ఆదే సమయంలో కొత్తగూడెం నుండి సికింద్రబాద్ వెళ్తున్న కాకతీయ ఎక్స్‌ప్రెస్ ను స్టేషన్‌లో నిలిపివేశారు. రైల్వే లైన్ మరమ్మత్తులు చేసిన అనంతరం గంటన్నర తర్వాత కాకతీయ కు అధికారులు క్లియరెన్స్ ఇచ్చారు.

# పంట పొలాలు వదిలి క్యూలో

- అవసరమైన యూరియా సరఫరా చేయాలి.
- తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు



**టీ మీడియా , ఆగస్టు 11 ,వైరా:**
ఖరీఫ్ సీజన్లో యూరియా కోసం రైతులు ఇబ్బందులు పడుతున్నారు అని, ఎరువులు సరఫరా లో సహకార సంస్థలు, ప్రైవేటు డీలర్లు ద్వారా అవసరమైన మేరకు సరఫరా చేయాలి అని తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు డిమాండ్ చేశారు. రైతులకు అవసరమైన యూరియా అందుబాటులో ఉంచాలి అని డిమాండ్ చేసేరు . రైతులు సోమవారం పాలడుగు సొసైటీ గోదాములు వద్ద వ్యవసాయ అధికారి, సోసైటి అధికారులు ముందు నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు యూరియా సరఫరా లేక రైతులు ఎదుర్కొంటున్న సమస్యను జిల్లా అధికారులు కు ఫోన్ లో వివరించారు. వైరా మండలం లో , ఇరవై వేల ఎకరాల విస్తీర్ణంలో వరి, మరో పది వేల ఎకరాల్లో పత్తి సాగు అవుతుంది అని రెండు పంటలకు ఆగస్టు సెప్టెంబర్ నెలలు యూరియా వినియోగం అవసరం ఎక్కువగా ఉంటుంది అని వైరా మండలం లో రైతులకు అవసరమైన యూరియా సకాలంలో సరఫరా చేయాలి అని వివరించారు . పేరుకు లారీ లోడ్ యూరియా వచ్చిన అందులో రెండు వందల యూరియా కట్టలు మాత్రమే ఉంటున్నాయి అని ఈ విధంగా యూరియా సరఫరా ఉంటే వైరా మండలం లో వేలాదిమంది రైతులు రోజు యూరియా కోసం పడిగాపులు పడే పరిస్థితి ఉంటుందని అన్నారు పట్టాదారు పాస్ పుస్తకాలు, ఆధార్ కార్డు జిరాక్స్ లు తీసుకోవడం సరైనది కాదు అని, రైతులకు అవసరమైన యూరియా ఇతర ఎరువులు సరఫరా లో ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని . ఎరువుల కోసం రైతులు మరియు వారి కుటుంబ సభ్యులు క్యూలైన్లలో నిలబడి కొనుగోలు చేయాల్సిన పరిస్థితి నెలకొంది అని అన్నారు, పత్తి కాపుదశ కు వస్తున్న నేపథ్యంలో ఎరువులు సరఫరా లో కోత లేకుండా చూడాలని కోరారు, ప్రైవేటు ఎరువులు దుకాణాలకు యూరియా తోపాటు ఇతర ఎరువులు సరఫరా లో ఇబ్బందులు లేకుండా ప్రభుత్వం అన్ని రకాల చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. మండల వ్యవసాయ అధికారి మాట్లాడుతూ రెండు రోజుల సమస్యలు లేకుండా సరఫరా చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు చింతనిప్పు చలపతిరావు, సంక్రాంతి నర్సయ్య, తదితరులు పాల్గొన్నారు.



## అయ్యప్ప ధర్మ ప్రచార సభకు ఇరువురు ఎంపిక

**టి మీడియా, ఆగస్టు 11,పినపాక ప్రతినిధి:**
అఖిల భారతీయ అయ్యప్ప ధర్మ ప్రచారసభకు అశ్వాపురం మండలం నుండి ఇరువురుని ఎంపిక చేశారు.సీతారాంపురం గ్రామానికి చెందిన తెల్లాకుల కృష్ణ తెలంగాణ వాలంటరీ కమాండెంట్ గా,మొండికుంట గ్రామానికి చెందిన అంబటి కర్ర శీను (గురుస్వామిఈసీ మెంబర్ ప్రాతినిధ్యం వహించనున్నారు. ఆదివారంతెలంగాణ రాష్ట్ర కార్యవర్గ సమావేశం మంచిర్యాల లోని నార్త్ ఇన్ హెూటల్ లో రాష్ట్ర ఉపాధ్యక్షులు మట్టపల్లి సంపత్ రావు ఆధ్వర్యంలో రాష్ట్ర అధ్యక్షులు టి వి పుల్లంరాజు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశానికి జాతీయ ప్రధాన కార్యదర్శి తిరుమల రావు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.



## ప్రవీణ్ కుటుంబాన్ని పరామర్శించిన

## డిసిసిబి డైరెక్టర్ చావా వేణు

**టి మీడియా, ఆగస్టు 11,పాలేరు ప్రతినిధి :**
తిరుమలాయపాలెం మండలం గోపాలపురం గ్రామానికి చెందిన కొప్పుల ప్రవీణ్ ఇటీవల చనిపోగా దశదిన కార్యక్రమానికి హాజరైన ఖమ్మం డిసిసిబి డైరెక్టర్ తిరుమలాయపాలెం పిఎసిఎస్ చైర్మన్ చావా వేణుగోపాలకృష్ణ చిత్రపటానికి పూలు వేసి నివాళులు అర్పించారు అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి మనోధైర్యం కల్పించారు మరియు పాలేరు ఆత్మ కమిటీ చైర్మన్ చావా శివరామకృష్ణ ప్రవీణ్ ఫోటోకు పూలు వేసి నివాళు లర్పించారు ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి బత్తుల రాధాకృష్ణ బిఆర్ఎస్ పార్టీ మండల సంయుక్త కార్యదర్శి పోలేపొంగు వెంకటేశ్వర్లు తిరుమలాయపాలెం ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు బోడపట్ల సతీష్ ఆత్మ కమిటీ డైరెక్టర్ బెల్లం రమేష్ కొక్కిరేణి మాజీ ఎంపీటీసీ గుగ్గిళ్ళ అంబేద్కర్ మాజీ కో ఆప్షన్ సభ్యులు షేక్ సైపుద్దీన్ నవ తెలంగాణ రిపోర్టర్ రాజేష్ కుమ్మరి కుంట్ల నాగరాజు గడ్డి కొప్పుల సుధాకర్ గోవింద సురేష్ బాబు రాము తదితరులు పాల్గొన్నారు.

## నాగమణి మృతి పార్టీకి తీరని లోటు

నిబద్ధత, సేవా భావం మరువలేనిదని అన్నారు. ప్రజా సమస్యల పరిష్కారానికి ఎల్లప్పుడూ ముందుండి కృషి చేసిన స్ఫూర్తిదాయక నాయకురాలిగా ఆమె నిలిచారని గుర్తు చేశారు. ఆమె మరణం బిఆర్ఎస్ పార్టీకి తీరని లోటని తెలిపారు. ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని కోరుతూ వారి కుటుంబ సభ్యులకు మాజీ ఎంపీ నామ తన ప్రగాఢ సానుభూతి తెలిపారు.



## నాగులవంచ రైల్వే స్టేషన్ మూసివేత

### నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలి'

**టీ మీడియా,ఆగస్టు11,చింతకాని:** మండలంలోని నాగలవంచ రైల్వే స్టేషన్ మూసివేత నిర్ణయాన్ని రైల్వే అధికారులు వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేస్తూ రైల్వే స్టేషన్ వద్ద ఆ ప్రాంతవాసులు సోమవారం నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మధిర నియోజకవర్గం స్వేరోస్ అధ్యక్షుడు శ్యామ్ సుందర్ మాట్లాడుతూ.. 77 ఏళ్ల చరిత్ర కలిగిన నాగులవంచ రైల్వే స్టేషన్ సుమారు 15 గ్రామాలు ప్రజలు ఈ స్టేషన్ పైన ఆధారపడి ప్రయాణిస్తున్నట్లు తెలిపారు. నాగులవంచ, పాతర్లపాడు, పొద్దుటూరు, రామాపురం, సీతంపేట, చిన్న మండవ, గోవిందపురం, లక్ష్మీపురం ఇలా అనేక గ్రామాల ప్రజలు కొన్నేండ్ల క్రితం రోడ్డు మార్గం కూడా సరిగ్గా లేని సమయంలో నాగులవంచ రైల్వే స్టేషన్ పైనే ఆధారపడి ప్రయాణించేవారన్నారు. ఈ గ్రామాల నుండి విద్యార్థులు కాలేజీలకు వెళ్లడానికి రైలు పైనే ఆధారపడేవారన్నారు.విజయవాడ, భద్రాచలం, హైదరాబాద్ వంటి నగరాలకు వెళ్లేందుకు ఈ స్టేషన్ చాలా ఉపయుక్తం అన్నారు. ఈ ప్రాంతాల నుండి ఉపాధి కోసం కూలీలు రైల్లో ప్రయాణించి జీవనోపాధి పొందేవారని తెలిపారు. గత కొన్ని సంవత్సరాలుగా ఈ స్టేషన్ మరమ్మతుల నిమిత్తం అని చెప్పి స్టేషన్‌లో టికెట్లు ఇవ్వపోవడంతో ఈ స్టేషన్‌లో ఎక్కిన ప్రయాణికులు మధిర, ఖమ్మం స్టేషన్ లో టికెట్ చెకింగ్ లో ఇబ్బంది పడుతున్నారన్నారు. ఈ స్టేషన్ నుంచి టికెట్ లేకుండా ఎవరూ కూడా రైలు ఎక్కడానికి ముందుకు రావడం లేదన్నారు. ప్రభుత్వం వెంటనే ఈ నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పాతర్లపాడు మాజీ సర్పంచ్ శ్రీనివాస్, రైల్వే కాలనీ మాజీ సర్పంచ్ పరిటాల ఎల్లమంద, చింతకాని మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు కోపూరు నవీన్ పాల్గొన్నారు.

## చోరీ చేసిన దొంగల పట్టివేత

### చోరీ సొత్తు రికవరీ



**టీ మీడియా,ఆగస్టు11,రామవరం :** ఒక సీసీ కెమెరా వందమంది పోలీసులతో సమానమని, దాని దృష్టిలో ఉంచుకుని కాలనీల్లో గ్రూపులుగా ఏర్పడి సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకుంటే దొంగతనాలు జరిగే అవకాశం ఉండదని కొత్తగూడెం డీఎస్పీ అబ్దుల్ రెహమాన్ అన్నారు. సోమవారం కొత్తగూడెం టూ టౌన్ పోలీస్ స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ నెల 4వ తేదీన రుద్రంపూర్ నాలా ఏరియాకు చెందిన సింగరేణి ఉద్యోగిని వాకపల్లి వెంకటరమణ ఇంట్లో జరిగిన చోరీని పోలీసులు చేధించినట్లు తెలిపారు. సోమవారం టూ టౌన్ పరిధిలోని 4 ఇంక్లైన్ ప్రభుత్వ ఐటీఐ వద్ద టు టౌన్ పోలీసులు వాహనాలు తనిఖీ చేస్తుండగా లక్ష్మీదేవిపల్లి మండలం కారుకొండ రామవరం చెందిన నారసాని రమేశ్, కొత్తగూడెం మున్సిపాలిటీ పరిధిలోని మేదర బస్తి గొల్లగూడెం చెందిన ఓర్సు కుమార్, ఇరువురు మోటార్ సైకిల్‌పై అనుమానాస్పదంగా వస్తున్నారు. వారిని అదుపులోకి తీసుకుని, సోదా చేయగా బంగారు వస్తువులు, నగదు కలిగి ఉండడంతో వారిని ప్రశ్నించడంతో ఈ నెల 4వ తేదీన రుద్రంపూర్ కు చెందిన రమణ ఇంటిలో దొంగతనం చేసినట్లు తెలిపారు. నిందితుల వద్ద నుండి 22 తులాల బంగారం, 268 గ్రాముల వెండి, రూ.2,78,000 నగదును రికవరీ చేసినట్లు డీఎస్పీ వెల్లడించారు.

# రాజీవ్ స్వగృహ వేలానికి ప్రభుత్వం నిర్ణయం..

**-జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**

**టీ మీడియా , ఆగస్టు 11 ,ఖమ్మం:** గృహ నిర్మాణ శాఖ ప్రతిపాదనల మేరకు పోలేపల్లిలోని రాజీవ్ స్వగృహ ఆధ్వర్యంలో పూర్తి అయిన, నిర్మాణంలో ఉన్న బహుళ అంతస్తుల భవనాలను ప్రభుత్వ ఆదేశాల మేరకు బహిరంగ వేలం నిర్వహించేందుకు ప్రణాళికలు చేశామని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు.ఖమ్మం రూరల్ మండలం పోలేపల్లి లోని రాజీవ్ స్వగృహ భవన సముదాయాన్ని సోమవారం స్టేట్ హౌసింగ్ కార్పొరేషన్ ఎస్ఇ భాస్కర్ రెడ్డి, ఇఇ నరేందర్ రెడ్డి, జిల్లా టిఎన్జీవోస్ అధ్యక్షులు గుంటుపల్లి శ్రీనివాసరావు, బిల్డర్స్ తో కలిసి జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి నిర్మాణంలో ఉన్న ఎనిమిది బ్లాక్ లు తిరుగుతూ ఇళ్లను పరిశీలించారు. ఆనతరం కలెక్టర్ రాజీవ్ స్వగృహ టౌన్ షీప్ బహిరంగ వేలానికి సంబంధించి జిల్లా ప్రముఖ కంపెనీల ప్రతినిధులు, బిల్డర్స్ తో ప్రీబిడ్ ముందస్తూ అవగాహన సమావేశాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూలి.. ఖమ్మంలోని రాజీవ్ స్వగృహకల్ప అనేది సొంత ఇంటి కలను నెరవేర్చడానికి ఉద్దేశించి రూపొందించబడిన గృహనిర్మాణ సముదాయమన్నారు. ప్రభుత్వ ఉద్యోగులు, మధ్యతరగతి ప్రజల సొంతింటి కల నెరవేర్చేందుకు రాజీవ్ స్వగృహ మంచి సదావకాశమన్నారు. పోలేపల్లి రెవెన్యూ పరిధిలోని మున్నేరు ఒడ్డున బహుళ అంతస్తుల భవనాలలో ఎనిమిది బ్లాకులు, తొమ్మిది ఫ్లోర్లు, ఒక్కో ఫ్లోర్‌కు 8 ఫ్లాట్లు ఉన్నాయన్నారు. మొత్తం మీద 576 ఫ్లాట్లు ఉన్నట్లు తెలిపారు. నిర్మాణ పనులు దాదాపు పూర్తి అయ్యాయని, ఇంటీరియల్ డెకరేషన్ పనులు మిగిలి ఉన్నాయని తెలిపారు. అసంపూర్తిగా ఉన్న రాజీవ్ స్వగృహ ప్రాజెక్టును మొత్తంగా ప్రాజెక్టుగా అందుబాటులో ఉన్న బహిరంగ భూమిని మినహాయించి ఉన్న చోట ఉన్న విధంగానే ప్రాతిపదికన విక్రయించాలని ప్రభుత్వం నిర్ణయించినట్లు కలెక్టర్ స్పష్టం చేశారు. ఇఎండీ చెల్లించడానికి సిద్ధంగా ఉన్న సంఘాలు, బిల్డర్లు, డెవలపర్లు సహా వ్యక్తులు ఎవరైన సెప్టెంబర్ 6వ తేదీ వరకు బహిరంగవేలంలో టెండర్ దాఖలు చేయవచ్చని అన్నారు. ఉద్యోగస్తులకి ఈగేటెడ్ కమ్యూనిటీని అందుబాటులోకి తీసుకురావడానికి ఉద్యోగ సంఘాలు చేస్తున్న కృషిని ప్రత్యేకంగా గుర్తుచేస్తూ కలెక్టర్ అభినందించారు. త్వరలో మున్నేరు రిటైనింగ్ వాల్ పూర్తి చేస్తామని, తద్వారా ఖమ్మం నగరానికి పడమర భాగంలో ఉన్న



ఏదులాపురం మున్సిపాలిటి అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతుందని, హైవే రోడ్డు మార్గాలు వస్తున్నాయని ఈ ప్రాంతం అభివృద్ధి చెందుతుందని తెలిపారు. ప్రభుత్వ ఉద్యోగులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, ఈ భవన సముదాయంనకు 60 ఫీట్ల రోడ్డు మంజూరు అయిందని పనులు వేగంగా పనులు జరుగుతాయని అన్నారు. సంఘం తరఫున ఉద్యోగులు ఈ సముదాయాన్ని ఫ్లాట్లుగా కొనేందుకు సిద్ధపడ్డ ప్రభుత్వ ఉద్యోగుల వివరాలు అడిగి తెలుసుకున్నారు. గేటెడ్ కమ్యూనిటీ నమూనా రూపొందించిన బ్రోచర్ ని కలెక్టర్ పరిశీలించారు.ఈ కార్యక్రమంలో జిల్లా హౌసింగ్ శాఖ అధికారి భూక్యా శ్రీనివాస్, అధికారులు తదితరులు ఉన్నారు.



## ఇందిరమ్మ ఇండ్ల శంకుస్థాపన

## చేసిన కమర్తపు మురళి

**టీ మీడియా , ఆగస్టు 11 ఖమ్మం :**
ఇటీవలే ఇందిరమ్మ ఇల్లు పట్టాలు పొందిన లబ్ధిదారుల్లో గుడురి రాధా , గుడురి ఉమా ఖాళీ స్థలం లో ఇందిరమ్మ ఇండ్ల శంకుస్థాపన చేసినకార్పోరేటర్,తెలంగాణ రాష్ట్ర ప్రాంత పద్మశాలి సంఘం అధ్యక్షులు శ్రీకమర్తపుమురళి వార్డ్ ఆఫీసర్ మంజు రాజు , గంగిశెట్టి శ్రీనివాస్ , షేక్ గౌస్ , రేఖ లక్ష్మణ్, సురపానేని సురేష్, వరద వెంకన్న, పొలురి నాగార్జున డివిజన్ మహిళా అధ్యక్షురాలు రేఖ భార్గవి , యలమద్ది లక్ష్మి , పొనుగొటి స్వప్న , జోయ మరియు ముఖ్య నాయకులు పాల్గొన్నారు.




## స్థానిక సమస్యలు వెంటనే పరిష్కరించాలి

**-సిపిఎం వన్ టౌన్ కార్యదర్శి నాగల మీరా**

**టీ మీడియా,ఆగస్టు11,ఖమ్మం:**
మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని స్థానిక వన్ టౌన్ ప్రాంతం లోని 39 ,40 ,41 ,ప్రధాన డివిజన్లో వీధిలైట్లు, రోడ్లు, 39వ డివిజన్లోని తబేళా మసీద్ వెనుక భాగం నుండి సైడ్ కాలువలు నిర్మాణ పనులు వెంటనే ప్రారంభించాలి.. ఈ డివిజన్ లోని 39వ డివిజన్ కి సంబంధించిన దర్గా దగ్గర 40వ డివిజన్ కి సంబంధించిన మోమినన్ స్కూల్ దగ్గర స్పీడ్ బేకర్స్, వెంటనే వెయ్యాలి.. అంకమ్మ గుడి దగ్గర స్తంభాలు వేసి వీధిలైట్లు పెట్టడం మరిచి పోయారు , కావున వెంటనే వీధిలైట్లు పెట్టాలి.దూదిపిరి కొట్టం దగ్గర వీధిలైట్లు లేక చీకట్లో స్థానికులు అవస్థలు పడుతున్నారు. వెంటనే ఈ సమస్యలు పరిష్కరించాలని సిపిఎం వన్ టౌన్ కార్యదర్శి నాగల మీరా తో సిపిఎం డివిజన్ కమిటీ సభ్యులు కూరపాటి శ్రీనివాస్ కలిసి స్థానిక సమస్యలపై అసిస్టెంట్ కమిషనర్ కు వినతి పత్రాన్ని అందజేశారు.. ప్రధానంగా 39 40 41 డివిజన్లో దోమల బెడద వల్ల స్థానికులు చాలా అవస్థలు పడుతున్నారని వీటివల్ల సీజన్ వ్యాధులు వ్యాపించడం జరుగుతుంది కావున వెంటనే ఈ డివిజన్లో ప్రతి గల్లీలో కూడా పిచికారి చలించి, బ్లీచింగ్ చలించి, చీకట్లో అవస్థలు పడుతున్న స్థానికులకు వీధిలైట్లు,మరియు దోమలతో, కీటకాలతో అవస్థలు పడుతున్నారు. కావున ఈ డివిజన్లో పెరుగుతున్న చెట్లు తీసివేయాలని, 39వ డివిజన్ లోని దర్గా దగ్గర సైడ్ కాలువలు నిర్మాణ సమస్యలు వెంటనే పరిష్కారం చేయాలని వన్ టౌన్ కార్యదర్శి నాగులమీరా తో కూరపాటి శ్రీనివాస్ కలిసి వినతిపత్రం అసిస్టెంట్ కమిషనర్ కి ఇచ్చి కోరారు..ఈ డివిజన్ లో సమస్యలు తీర్చకపోతే మున్సిపల్ కార్పొరేషన్ కు ముట్టడి చేస్తామని సిపిఎం వన్ టౌన్ కార్యదర్శి నాగల మీరా డిమాండ్ చేశారు..ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ నాయకులు 41వ డివిజన్ శాఖ కార్యదర్శి షేక్ పాషా , యాకుబ్,ఖాసిం ,బాబు, తదితరులు పాల్గొన్నారు

## సెలవులకు ఊరెళ్తున్నారా..

ఉంటే వాటిని బ్యాంకు లాకర్లలో భద్రపరుచుకోవడం క్షేమం అన్నారు.ఎక్కువ రోజులు ఊళ్లకు వెళ్లేవారు విలువైన వస్తువులను తమ వెంట తీసుకెళ్లాలి.బ్యాగుల్లో బంగారు నగలు,డబ్బు పెట్టుకొని ప్రయాణం చేస్తున్నప్పుడు బ్యాగులు తమ దగ్గరే పెట్టుకోవాలని సూచించారు.ప్రజలు నిరంతరం పోలీసులతో సమన్వయంగా సహకరిస్తే చోరీలను నియంత్రించడం చాలా సులభమని తెలిపారు.ఇండ్లలో,కాలనీల్లో దొంగతనాల నివారణకు స్వచ్ఛందంగా సీసి కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు.ముఖ్యంగా మన జిల్లాలోని సింగరేణి నవభారత్ ఇతర ప్రభుత్వ మరియు ప్రైవేటు కంపెనీల యాజమాన్యాలు తమ ఉద్యోగుల నివాస కాలనీలలో,గేటెడ్ కమ్యూనిటీలలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకొని,పటిష్టమైన భద్రతా ఏర్పాట్లను చేసుకోవాలని సూచించారు.అనుమానాస్పద,కొత్త వ్యక్తుల కదలికలపై జిల్లా కమాండ్ కొంట్రోల్ నంబరు లి8712682128లి నకు గానీ,డయల్ 100 నకు గానీ ఫోన్ చేసి సమాచారం అందించాలని కోరారు.



## 13ను బ్లాక్ డేగా పాటించాలి

**-రైతు, కార్మిక సంఘాల పిలుపు**

**టీ మీడియా,ఆగస్టు11,జూలూరుపాడు :** కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన రైతాంగ, కార్మిక వ్యతిరేక చట్టాలను రద్దు చేయాలని కోరుతూ ఈ నెల 13న ప్రతి మండల కేంద్రంతో పాటు జిల్లా కేంద్రంలో బ్లాక్ డే నిర్వహించాలని సంయుక్త కిసాన్ మోర్చా సెంట్రల్ ట్రేడ్ యూనియన్ పిలుపునిచ్చింది. ఈ మేరకు జూలూరుపాడులో భానోధర్మ అధ్యక్షతన సోమవారం జరిగిన రౌండ్ టేబుల్ సమవేశంలో సిపిఐ, సీపీఐ(ఎం), సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ ప్రజాపంథా, న్యూడెమోక్రసీ, మండల కార్యదర్శులు, గుండెపిన్ని వెంకటేశ్వర్లు, బానోతు ధర్మ, యాస నరేశ్, వల్లోజీ రమేశ్ మాట్లాడారు.

# మోడీ ప్రభుత్వానికి ఏజెంట్‌గా ఎన్నికల కమిషన్

- **బీహార్‌లో ఓటర్ల జాబితా తొలగింపుపై నిరసన**

**టీ మీడియా,ఆగస్టు11, ఏన్కూర్**
మోడీ ప్రభుత్వానికి తొత్తుగా ఎన్నికల కమిషన్ (ఈసీ) పనిచేస్తుందని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి దొంతబోయిన నాగేశ్వరరావు అన్నారు. బీహార్‌లో అక్రమంగా 62 లక్షల మంది ఓటర్లను జాబితా నుండి తొలగించే ప్రక్రియను వ్యతిరేకిస్తూ సోమవారం సీపీఐ(ఎం) మండల కమిటీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఏన్కూరు ప్రధాన రహదారిపై నరేంద్ర మోడీ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా దొంతబోయిన నాగేశ్వరరావు మాట్లాడుతూ.. ఈసీ స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ పేరుతో కేవలం ఒక్క నెలలోనే ఇంత పెద్ద సంఖ్యలో ఓట్లను తొలగించడం అప్రజాస్వామిక చర్య అని అన్నారు. పేదలు, అసంఘటిత కార్మికులు, గ్రామీణ ప్రజలు ఎక్కువగా నివసించే ప్రాంతాలలో బీజేపీకి ఓట్లు పడవని భావించి, ఉద్దేశపూర్వకంగా వారి ఓట్లను తొలగిస్తున్నారని ఆయన ఆరోపించారు. ఇది దేశంలో ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేసే కుట్ర అని, ప్రతిపక్ష పార్టీలన్నీ ఈ చర్యను వ్యతిరేకిస్తున్నాయని నాగేశ్వరరావు గుర్తుచేశారు. మోడీ ప్రభుత్వానికి ఏజెంట్‌గా, ఊడిగం చేస్తున్న ఈసీ ఈ విషయంలో ఉలుకూపలుకూ లేకుండా వ్యవహరిస్తోందని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల కమిటీ సభ్యులు ఏర్పుల రాములు, నండూరి శ్రీనివాసరావు, అడపా శ్రీనివాసరావు, గుమ్మా రోశయ్య, కట్టా సాయిలు తదితరులు పాల్గొన్నారు.

## దరఖాస్తుల పరిష్కారానికి చర్యలు

శిక్షణ పూర్తి చేసుకుని ఉన్నానని, చుంచుపల్లి మండలానికి చెందిన తనను అప్రెంటిటీ నిమిత్తం తాళ్లపల్లి మండలానికి కేటాయించారని, ఏడాది వయసున్న పాపతో ఆళ్లపల్లి వెళ్లి రావటానికి ఇబ్బందులకు గురి అవుతున్నానని కావున తనని చుంచుపల్లి మండలానికి దగ్గరగా కేటాయించాలని పరిశీలించి తగు చర్యలు నిమిత్తం భూమి కొలతల శాఖ అధికారులకు ఎండార్స్ చేశారు.ములకలపల్లి మండలం పూసుగూడెం గ్రామపంచాయతీ పరిధిలోని ఒట్టు రామవరం గ్రామంలో నివాసముంటున్న కొంతమంది ప్రజలు అంగన్వాడి స్కూల్ కాలనీ నందు మంచినీటి బోరు చెడిపోవడం మరియు మిషన్ భగీరథ నీళ్ల సరిగా రాకపోవడం వలన కాలనీ వాసులు చాలా ఇబ్బందులు పడుతున్నామని త్రాగునీటి కోసం 1/2 కిలోమీటర్ దూరం వెళ్లి తీసుకొస్తున్నామని కావున తమ సమస్యను త్వరితగతిన పరిష్కరించి త్రాగునీరుగా అందించాలని చేసిన దరఖాస్తును పరిశీలించి తగు చర్యల నిమిత్తం మిషన్ భగీరథ ఈ ఈ కి ఎండార్స్ చేశారు.మణుగూరు భగత్ సింగ్ నగర్ లో నివాసం కొండేటి రమాదేవి రైల్వే భూ సేకరణలో భాగంగా తమ ఇల్లు కోల్పోయామని, నిరుపేదలైన తాము అనేక ఇబ్బందులకు గురి అవుతున్నామని, రైల్వే ప్యాకేజీలో తమకు ఇల్లు మంజూరు చేయాలని చేసిన దరఖాస్తును పరిశీలించి తగు చర్యలు నిమిత్తం మణుగూరు తాసిల్దార్ కు ఎండార్స్ చేశారు.పినపాక మండలం ఎల్చ్ రెడ్డిపల్లి కి గ్రామంలో నివాసముతున్న పాయం కృష్ణ వికలాంగుడు అయిన తనకు నడవడానికి మరియు వ్యాపారం చేసుకోవడానికి అనేక ఇబ్బందులకు గురి అవుతున్నానని, తన కు మూడు చక్రాల వాహనం మంజూరు కొరకు మీ సేవలో దరఖాస్తు చేసుకున్నానని, కావున తనకు వాహనం మంజూరు చెయ్యగలరు అని చేసిన దరఖాస్తును పరిశీలించి తగు చర్యలు నిమిత్తం మహిళా శిశు మరియు వయోవృద్ధుల, దివ్యాంగుల సంక్షేమ శాఖ అధికారికి ఎండార్స్ చేశారు.ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్ డి వేణుగోపాల్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన జిల్లాలోని అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు.

## కశ్మీర్‌లో జవాను దుర్మరణం

నిర్వహిస్తుండగా అనిల్ ప్రయాణిస్తున్న ఆర్మీ ట్రక్కు ప్రమాదవశాత్తూ లోయలో పడింది. ఈ క్రమంలో గల్లంతైన బానోతు అనిల్ దుర్మరణం చెందాడు. అనిల్‌కు భార్య రేణుక, 8 నెలల కుమారుడు ఉన్నారు. బానోతు అనిల్ మృతితో సూర్యతండాలో విషాద ఛాయలు అలుముకున్నాయి.

# బాల్య మిత్రులు చేయూత

డబ్బును స్నేహితుడి కూతురు పేరుమీద ఫిక్స్ డ్ డిపాజిట్ చేసి, డిపాజిట్ బాండ్ ను కుటుంబ సభ్యులకు అందజేశారు. దశదినకర్మలకు క్వింటా బియ్యాన్ని కుటుంబానికి అందజేసి స్నేహం విలువను చాటి చెప్పారు. స్నేహితుడి కుటుంబ సభ్యులను కలిసి పరామర్శించి, మనోధైర్యాన్ని కల్పించారు. వారి కుటుంబ సభ్యులను ఓదార్చి, మేమంతా మీకు అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆనాటి గురువులు కృష్ణయ్య,శాంతకుమారి, జ్యోతి, పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.